



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19 వ వసంతంలోకి ...

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

శుక్రవారం 31 అక్టోబర్ 2025


# రైతులను అన్నివిధాల ఆదుకుంటాం

**రాష్ట్ర బిసి సంక్షేమ,రాష్ట్ర రవాణా శాఖ మంత్రి......పొన్నం ప్రభాకర్..**

**జిల్లా కలెక్టర్ ...... హైమావతి**

**మార్కెట్ యార్డు ను పరిశీలించిన మంత్రి....**

**భారీ వర్షాలకు కొట్టుకుపోయిన ధాన్యం.....**

**కంట తడి పెట్టిన పలువురు రైతులు**

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

భారీ వర్షాల కారణంగా హుస్నాబాద్ మార్కెట్ యార్డులో నీట మునిగిన వరి ధాన్యంను గురువారం రోజున రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ హైమావతి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రైతులకు హామీ ఇచ్చారు.ప్రస్తుతం మార్కెట్ లో ధాన్యాన్ని వేగంగా కొనుగోలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు.వర్షానికి మార్కెట్లో ఉన్న తన ధాన్యం పూర్తిగా కొట్టుకుపోయిందని కన్నీటి పర్యంతమైన రైతు వీరవ్వ కు తక్షణ సహాయం కింద 10 వేల రూపాయలు అందజేశారు.ప్రభుత్వం రైతులను అన్నివిధాల ఆదుకుంటుందని అన్నారు.మార్కెట్ యార్డు లో ఉన్న మొక్కజొన్న పూర్తిగా కొనుగోలు చేయాలని మార్క్ ఫేడ్ అధికారులతో మాట్లాడారు.తుఫాన్ కారణంగా ఊహించినంత ఎప్పుడూ ఎరగని విధంగా మూడు జిల్లాల పరిధిలో ఉన్న హుస్నాబాద్ నియోజకవర్గం లో కురిసిందన్నారు.వందలాది మెట్రిక్ టన్నుల



మిగతా 2 లో..

# రైతులకు అండగా ఉండండి

**ధాన్యం కొనుగోలు లో ప్రత్యేక శ్రద్ధ**

**జిల్లాలో ఇప్పటివరకు 10,530 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

ప్రతి సీజన్లో ధాన్యం కొనుగోళ్లకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని.. రైతులకి ఇబ్బందులు కలగకుండా యుద్ధ ప్రాతిపదికన ధాన్యం కొనుగోలు జరగాలని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు.గురువారం హవేలీఘన్పూర్ మండలం శాలిపేట్ గ్రామంలోని ఫ్యాక్స్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్ తో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఇప్పటివరకు జిల్లాలో10, 530 మెట్రిక్ టన్నుల ధాన్యం. కొనుగోలు చేయడం జరిగిందని అన్నారు ఆరుగాలం శ్రమించి రైతులు పండించిన పంట నష్టం కాకుండా... అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి...ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలన్నారు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే తేమ శాతం చూసి కొనుగోలు చేయాలనీ.... వర్షం వల్ల పూర్తిగా తడిసిన ధాన్యాన్ని వెంటనే బాయిల్డ్ రైస్ మిల్ లకు తరలించాలన్నారు వాతావరణ దృష్ట్యా....రైతులు కూడా తేమ శాతం వచ్చాక నే ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలాన్నారు



కొద్దిగా తడిసిన ధాన్యం అరబెట్టుకునేందుకు టార్పాలిన్ లను ఇచ్చి రైతులకు సహకరించాలన్నారునవంబర్ మొదటి వారం లో ఇంకా ఎక్కువ దాన్యం వచ్చే అవకాశం ఉంటుందని... ఈలోగా కేంద్రాలలో ఉన్న ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయిలో... వేగవంతం గా జరగాలన్నారు

ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో....

మిగతా 2 లో..

## కొట్టుకుపోయిన ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్.....హైమావతి

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**

జిల్లా పరిధిలోని అక్కన్నపేట మండలంలో జిల్లా కలెక్టర్ హైమావతి గురువారం రోజున పర్యటించి ఈ నెల 29 న రాత్రి అక్కన్నపేట మండలం మోత్కులపల్లి గ్రామం వద్ద లో లెవెల్ కల్వర్టు వద్ద మోత్కులపల్లి వాగులో ప్రణయ్, కల్పన దంపతులు ద్విచక్ర వాహనంపై అక్కన్నపేట వైపు వెళుతూ నీటి ఉధృతికి కట్టుకుపోయిన ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. వారి ద్విచక్ర వాహనం వాగులో కొంత దూరం వెళ్లి చిక్కుకున్న ప్రాంతాన్ని పరిశీలించారు. మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. గల్లంతైన



మిగతా 2 లో..

## డంపింగ్ యార్డ్ లో గుర్తు తెలియని మృతదేహం

**సిద్ధిపేటరూరల్, మేజర్ న్యూస్:**



సిద్దిపేట మున్సిపాలిటీ చెత్త వాహనంలో గుర్తుతెలియని మృతదేహాన్ని బుస్సాపూర్ డంపింగ్ యార్డ్ కు తీసుకువచ్చిన ఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే డంపింగ్ యార్డ్ బయటి రోడ్డుపై మొక్కజొన్న ధాన్యాన్ని ఆరబెట్టుకుంటున్న ఓ వ్యక్తి సిద్దిపేటకు చెందిన చెత్త వాహనంలో మృతదేహన్ని తీసుకు వెళ్తుండడం గమనించాడు. ఆ వాహనం వెనకాలే జెసిబి కూడా వెళ్లడాన్నీ గమనించిన వ్యక్తి ఆ సన్నివేశాన్ని వీడియో తీసి గ్రామ సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపులో పోస్ట్ చేశాడు. వీడియోను చూసిన గ్రామస్తులు అక్కడికి చేరుకుని చెత్త వాహనంలో ఉన్న మృతదేహాన్ని గమనించారు. వెంటనే మున్సిపల్ సిబ్బందిని ఎందుకు తీసుకువచ్చారని ప్రశ్నించగా పొంతన లేని సమాధానాలు చెప్పారు. దీంతో విషయం

మిగతా 2 లో..

## గుంతలో పడి బాలుడు మృతి

**కొండపాక మేజర్ న్యూస్....**



నీటి గుంతల పడి బాలుడుమృతి చెందిన సంఘటన గురువారం మండల పరిధిలోని బందారం గ్రామంలో చోటుచేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాలు గ్రామానికి చెందిన కీసరి అనిత రమేష్ దంపతుల చిన్న కుమారుడు దక్షిత్ 2సంవత్సరాలు బాలుడు ఇంటి వద్ద ఆడుకుంటూ పోయి నీటి గుంతలో పడిపోగా గ్రహించని

మిగతా 2 లో..

# సంగారెడ్డి నియోజకవర్గం లో 18 వేల సంతకాల సేకరణ

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



ఓట్ చోరీ పై కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ చేపట్టిన ఉద్యమానికి మద్దతుగా దేశవ్యాప్తంగా ఏఐసీసి చేపట్టిన ఓట్ చోరీ సిగ్నేచర్ క్యాంపెయిన్ లో భాగంగా సంగారెడ్డి నియోజకవర్గం లో చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి అపూర్వ ఆదరణ లభించింది. నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద సంఖ్య లో ప్రజలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు. సంగారెడ్డి నియోజకవర్గ పరిధిలో నీ నాలుగు మండలాల పరిధిలో నీ 89 గ్రామ పంచాయతీ లు, సంగారెడ్డి, సదాశివపేట మున్సిపాలిటీ ల పరిధి లోని 64 వార్డులలో సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 18 వేల మంది సిగ్నేచర్ క్యాంపెయిన్ లో పాల్గొన్నారు. గురువారం జగ్గారెడ్డి నేతృత్వంలో సంగారెడ్డి లో జగ్గారెడ్డి ఇంట్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చేర్యాల ఆంజనేయులు, సంగారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రఘు గౌడ్, సదాశివపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు , సిడిసి చైర్మెన్ రామ్ రెడ్డి, సంగారెడ్డి పట్టణ అధ్యక్షుడు జార్జ్, సంగారెడ్డి మండల అధ్యక్షుడు బుచ్చిరాములు, కొండాపూర్ మండల అధ్యక్షుడు, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, సదాశివపేట మండల అధ్యక్షుడు సిద్దన్న, సదాశివపేట పట్టణ అధ్యక్షుడు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ లు రామచందర్ నాయక్, కుమార్ , నాయకులు కూన సంతోష్, కిరణ్, నర్సింహారెడ్డి, ఆశి రెడ్డి, గుండు రవి , శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**జగ్గారెడ్డి కామెంట్స్..**

పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మీనాక్షి నటరాజన్ , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సంగారెడ్డి నియోజకవర్గం లో ఓట్ చోరీ సిగ్నేచర్ క్యాంపెయిన్ నిర్వహించాం.సంగారెడ్డి నియోజకవర్గం లో నీ నాలుగు మండలాల లోని 89 గ్రామాలు, సదాశివ పేట , సంగారెడ్డి మున్సిపాలిటీ లలోని 64 వార్డుల్లో సంతకాల సేకరణ కార్యక్రమం జరిగింది.దొంగ ఓట్ల ను తయారుచేసి వాటి ద్వారా బీజేపీ కేంద్రం లో అధికారం లోకి వస్తోంది. మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో అమిత్ షా, ప్రధాన మంత్రి మోడీ, దొంగ ఓట్ల తో యాభై నుండి అరవై ఎంపి స్థానాలు గెలిపించుకున్నారు. ఒక రాష్ట్రం లో ఉన్న ఓట్లను మరో రాష్ట్రం లో ఒక జిల్లా లో ఉన్న ఓట్లు మరో జిల్లా లో మారుస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారు. దొంగ ఓట్ల ప్రక్రియ ను బీజేపీ చేస్తోందని రాహుల్ గాంధీ సాక్ష్యాధారాల తో సహా నిరూపించిన ఎన్నికల కమిషన్ పట్టించుకోవడం లేదు. బీజేపీ కి కేంద్ర ఎన్నికల కమిషన్ లు ఇద్దరూ లోపాయకారి ఒప్పందం లో భాగంగానే ఈ ఓట్ చోరీ జరుగుతోంది. ఇదే విషయమై రాహుల్ గాంధీ పార్లమెంట్ లో ఎన్నో సార్లు ప్రస్తావించడం జరిగింది ఎన్నికల కమిషన్ కు ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రజలకున్న ఓటు అనే హక్కును బీజేపీ పార్టీ కాలరాస్తున్నరు. దేశ ప్రజలకు అంబేద్కర్ గారు ఇచ్చిన ఓట్ హక్కును మోడీ, అమిత్ షా లు కాల రాస్తున్నారు.రాహుల్ గాంధీ , మల్లికార్జున ఖర్గే ఇచ్చిన పిలుపు మేరకు , ప్రతీ గ్రామంలో వంద మంది ఓటర్ల తో సంతకాల సేకరణ చేపట్టడం జరిగింది

సంగారెడ్డి నియోజకవర్గం లో 89 గ్రామాలు, 64 వార్డుల కలిపి 18 వేల సంతకాల సేకరణ చేపట్టడం జరిగింది.రేపు గాంధీ భవన్ కు ఈ సంతకాల సేకరించిన పత్రాలను గాంధీ భవన్ లో సబ్మిట్ చేయడం జరుగుతుంది న్

## రైతులను అన్నివిధాల ఆదుకుంటాం

(మొదటి పేజీ తరువాయి..)



ధాన్యం కొట్టుకుపోగా..వేలాది మెట్రిక్ టన్నుల ధాన్యం తడిసిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.హుస్నాబాద్ నియోజకవర్గంలో దెబ్బతిన్న పంట నష్టంపై ముఖ్యమంత్రి తెలియజేసినట్లు చెప్పారు.

***నేడే ముఖ్యమంత్రి హుస్నాబాద్ పరిధిలో ఏరియల్ సర్వే .........***

అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను, ధాన్యాన్ని పరిశీలించడానికి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నేడు ఏరియల్ సర్వే నిర్వహించనున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.అధికారులు రైతుల మొత్తం నష్టాన్ని రికార్డ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జాతీయ విపత్తు గా గుర్తించి రాష్ట్రానికి కేంద్రం సహకారం చేయాలనీ కోరారు.వ్యవసాయ,రెవెన్యూ, పోలీస్ , అన్ని శాఖలు సమన్వయం చేసుకొని పని చేస్తున్నాయన్నారు.రోడ్లు తెగిపోయాయి..కల్వర్టు లు కూలిపోయి..భారీ నష్టం వాటిల్లిందన్నారు.మొక్కజొన్న 18 క్వింటాలుకు పరిమితం అయితే 28 క్వింటాలుకు తీసుకోవాలనీ అధికారులకు తెలిపారు. ప్రకృతి వైపరీత్యం.. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దన్నారు.



## కొట్టుకుపోయిన ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్.....హైమావతి

(మొదటి పేజీ తరువాయి..)



వారి బాడీలు మల్లంపల్లి చెరువు వరకు వెళ్లే అవకాశం ఉన్నందున వెంటనే ఎస్డిఆర్ఎఫ్ బృందాలను తెప్పిస్తున్నామని అన్నారు. ఆ బృందాలు మల్లంపల్లి చెరువుకు చేరుకుని గాలింపు చర్యలు చేపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తికి సూచించారు.

## డంపింగ్ యార్డ్ లో గుర్తు తెలియని మృతదేహం

(మొదటి పేజీ తరువాయి..)

తెలుసుకున్న ఎస్సై రాజేష్ అక్కడికి చేరుకుని మున్సిపల్ కమిషనర్ తో ఫోన్లో మాట్లాడి గ్రామ ప్రజలు చేస్తున్న ఆందోళన గురించి తెలిపారు,వెంటనే మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు మున్సిపల్ సిబ్బంది శవాన్ని తిరిగి మార్చురీ కి తీసుకు వెళ్ళారు.గతంలో కూడా ఇలాంటివి జరగడంతో గ్రామస్తులు వ్యతిరేకించారు. అప్పటినుండి నేటి వరకు ఇలాంటి ఘటనలు పునరావృతం కాలేదని, గ్రామస్తులు చూస్తే తప్ప విషయం బయటపడలేదన్నారు.ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ ను వివరణ కోరగా తనకు తెలియకుండానే తమ సిబ్బంది శవాన్ని తీసుకువచ్చారని బదులిచ్చాడు,తిరిగి ఆ శవాన్ని మార్చురీ కి పంపడం జరిగిందని తెలిపారు.

## గుంతలో పడి బాలుడు మృతి

(మొదటి పేజీ తరువాయి..)

తల్లిదండ్రులు ఆలస్యంగా చూడడంతో నీటి గుంతల పడి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారుని బాలునిమృతితో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు గ్రామస్తులు బాలుని చూసి చెల్లించిపోయారు రోజు వారి కళ్ళముందే ఆడుకుంటూ అనుకోకుండా మృతి చెందడంతో వారి బాధ వర్ణాతితంగా ఉంది విషయాలు తెలుసుకున్న గ్రామస్తులు తల్లిదండ్రులను ఎంత ఓదార్చిన వారి కన్నా ప్రేమను ఏలా మర్చిపోతామని కన్నీరు మున్నీరుగా విలపించారు

## ఏసీబీకి పట్టుబడ్డ ట్రాన్స్కో డి ఈ రైతును 40 వేలు డిమాండ్

**మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి**

మెదక్ జిల్లా ట్రాన్స్కో కార్యాలయంలో సంగారెడ్డి ఏసీబీ అధికారులు రైడ్ చేయగా %ఞజు% మహమ్మద్ షరీఫ్ ఖాన్ రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డారు.



పౌల్ట్రీ ఫామ్ లో ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుకు డబ్బులు డిమాండ్ చేసిన మెదక్ ట్రాన్స్కో డీఈ షేక్ షరీఫ్ చాంద్ బాషా గురువారం ఏసీబీ అధికారులకు చిక్కాడు. పాపన్నపేట మండలం సీతానగరం కు చెందిన పాప గారి భాస్కర్ ఫౌల్ట్రీ ఫామ్ లో ట్రాన్స్ ఫార్మర్ కోసం దరఖాస్తు చేసుకోగా అందుకు రూ. 40 వేలు డిమాండ్ చేశాడు. ఇందుకుగాను రైతు నాలుగు రోజుల క్రితం డిజిటల్ పేమెంట్ ద్వారా రూ 9 వేలు చెల్లించి రూ. 21 వేలు గురువారం ఇస్తానని చెప్పాడు. ఒప్పందం ప్రకారం డీఈ డబ్బులు ఇవ్వాలని అడగగా బాధిత రైతు ఏసీబీ నీ ఆశ్రయించాడు. అధికారులు పక్కాగా వల వేసి రూ. 21 వేలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఈ దాడిలో ఏసీబీ డీఎస్పీ సుదర్శన్ రెడ్డి తో పాటు సిబ్బంది ఉన్నారు. సదరు ట్రాన్స్కో అధికారి పై కొంత కాలంగా భారీగా అవినీతి ఆరోపణలు వచ్చిన సంబంధిత శాఖ చర్యలు తీసుకోలేదు.

## రైతులకు అండగా ఉండండి

(మొదటి పేజీ తరువాయి..)



అధికారులు కూడా అంతే శ్రద్ధగా...బాధ్యతగా విధులు నిర్వహించాలని ఏమాత్రం నిర్లక్ష్యంగా ఉన్నా చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిపిఓ, స్పెషల్ ఆఫీసర్లు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ పర్యవేక్షణ చేయాలని... ప్రతి కేంద్రంలో మూమెంట్ రిజిస్టర్ పక్కాగా నిర్వహణ జరిగేలా చూడాలన్నారు అలాగే ప్రతి కేంద్రంలో ఫ్లెక్సీ పైన రాష్ట్ర, జిల్లా కంట్రోల్ రూమ్ నెంబర్లు తప్పక ప్రదర్శించాలన్నారు ట్రాక్ షీట్ అప్డేషన్ ఎప్పటికప్పుడు జరగాలని...... ప్రతి కేంద్రంలో కనీస మౌలిక వసతులు ఉండాలన్నారుజిల్లావ్యాప్తంగా ఏర్పాటుచేసిన అన్ని ధాన్యం కేంద్రాలలో... కొనుగోలు ప్రక్రియ సజావుగా జరగాలని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదని... ప్రాపర్ గా అన్ని ప్రక్రియల నిర్వహణ సరిగ్గా ఉండాలని... నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని కలెక్టర్ తెలిపారు ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట హవేలీ ఘన్పూర్ తాసిల్దార్ సింధు రేణుక, రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కేంద్ర నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# నమ్మించి మాలల గొంతు కోసిన కాంగ్రెస్ సర్కార్



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

వర్గీకరణ పేరుతో దళితుల ఐక్యత పై దేశవ్యాప్త చరిత్రలోనే అతి పెద్ద రాజకీయ కుట్ర!! మాలలంటేనే కాంగ్రెస్ అంటేనే మాలలు, అనుకునే మమ్మల్ని, ఎస్సీ వర్గీకరణ పేరుతో గొంతు కోసింది రేవంత్ రెడ్డి సర్కార్, దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు!! కనీసం ఏ విధమైనటువంటి శాస్త్రీయ డేటా లేకుండా 2011 గాలి లెక్కలు పట్టుకుని, అంత సడన్గా ఎస్సీ వర్గీకరణ చేయవలసిన అవసరం ఏం వచ్చిందని ఈ సందర్భంగా ప్రశ్నిస్తా ఉన్న? ఎమ్మార్పీఎస్ నాయకులు ఏ పార్టీకి ఓటేయొద్దని, బిజెపికి మాత్రమే ఓటేయాలని బహిరంగంగా చెప్పిన, ఎస్సీ వర్గీకరణ విషయంలో రేవంత్ రెడ్డి ఎందుకంత ఆత్రుత కనబరిచారో సమాధానం చెప్పాలి దళితులకు రిజర్వేషన్ పేరుతో పడేసే ఎంగిలి మెతుకుల్లోనేనా వర్గీకరణ పేరుతో వాటాలు, సామాజిక న్యాయం ? మిగతా వాటికి అక్కర్లేదా? రేవంత్ రెడ్డి చంద్రబాబు అనుభవించే ముఖ్యమంత్రి పదవికి సామాజిక న్యాయం అక్కర్లేదా? మిత్రులారా అసలు ఈ ఎస్సీ వర్గీకరణను శాంపుల్ గా పంజాబ్, హర్యానాలో మొట్టమొదటిగా ఈ దేశంలో చేసింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే, బీజం కాంగ్రెస్ పార్టీ వేస్తే దీన్ని దేశం మొత్తం చేశాడు మన మోడీ సాబ్, నిజానికి ఎస్సీ రిజర్వేషన్ వల్ల వందలో నలుగురికే బెనిఫిట్ జరుగుతోంది, ఈ వందలో నలుగురికి ఇచ్చే ఈ ఈ ఫలాలను దేశవ్యాప్తంగా ఎస్సీ లిస్టులో ఉన్న 1108 ఎస్సీ కులాలకు ఎలా పంచుతారు మోడీ గారు? అలాగే ఈ నాలుగు సీట్లను తెలుగు రాష్ట్రాల్లో 59 ఎస్సీ కులాలకు చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎలా పంచుతారు? ఇది దళితుల ఐక్యతపై కుట్ర కాదా అని ప్రశ్నిస్తూ ఉన్నాను, రేవంత్,చంద్రబాబు మాల సామాజిక వర్గం పై కుట్రపన్ని అణిచివేస్తూఉన్నారు!! ఎస్సీ వర్గీకరణ చట్టాలు అయిపోయినవి కదా, ఇక చేసేదేముందని అనుకోకండి మిత్రులారా, ప్రజల తలుచుకుంటే ఏ చట్టాలైన ప్రజాస్వామ్యంలో వెనక్కి తీసుకోవాల్సిందే, తెలుగు రాష్ట్రాల్లో అన్ని రాజకీయ పార్టీలు మాల సామాజిక వర్గాన్ని టార్గెట్ చేసి తొక్కేస్తా ఉంటే మాల ప్రజా ప్రతినిధులు నోరు మెదపకపోవడం, ఘోరం అన్యాయం, చెంచా గిరికి అలవాటు పడ్డ మాల నాయకులు రాజకీయ పార్టీలకు విశ్వాసంగా ఉన్నారే తప్ప జాతి పట్ల విశ్వాసంగా లేరన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలి, రిజర్వేషన్లు బెనిఫిట్ పొందిన మాల ఉద్యోగుల రా మాల జాతిని తొక్కేస్తా ఉన్నారు ఇకనైనా కళ్ళు తెరిచి బయటకు రండి మా ఈ పోరాటానికి మద్దతు ఇవ్వండి, తెలుగు రాష్ట్రాల్లో ఏ నాడు ఎదుర్కొనటువంటి గడ్డు పరిస్థితిని మాల సామాజిక వర్గం ఈరోజు ఎదుర్కొంటూ ఉంది, పూర్తిగా తెలుగు రాష్ట్రంలో మన కులం యొక్క ఉనికిని కోల్పోయాం , శాంతియుత పోరాటానికి సిద్ధం కండి మిత్రులారా ఈ కార్యక్రమంలో, అందోల్ మల్లేష్ , బీరం సతీష్ కుమార్, బైండ్ల అశోక్ కుమార్, అనంతయ్య గారు కామ ప్రభాకర్ రావు, బల్లెం లక్ష్మణ్ ,. మిరియాల బాల శౌరి, మిరియాల చిన్నప్ప, దండు కుమార్ తోట దుర్గాప్రసాద్, కనికెళ్ళ నాని, నెల్లి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కురుమలు రాజకీయంగా ఎదగాలి



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

కురుమలు రాజకీయంగా ఎదగాలని వచ్చే సర్పంచ్ ఎన్నికల్లో కురుమలను బీసీ కులస్థులు సహకరించాలని కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడు గూడెం మల్లయ్య, కురుమ సంఘం యూత్ జిల్లా అధ్యక్షుడు రమేష్ కుమార్ లు కోరారు. రాయికోడ్ లోని నల్లంపల్లి చౌరస్తాలో గ్రామం లో కురుమలతో గురువారం నాడు సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయ ఎదుగుదలతోనే ఏ కులమైన బాగుపడతాయన్నారు .రాజకీయం లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్ కల్పించాలన్నారు . చట్టబద్ధంగా రిజర్వేషన్లు కల్పిస్తే బీసీల్లోని అన్ని కులాలు అభివృద్ధి చెందుతాయన్నారు . అఖిల పక్ష పార్టీలు అందుకు కృషి చేయాలనీ కోరారు . ఇటీవల జిల్లా కురుమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికై మండలానికి విచ్చేసిన గూడెం మల్లయ్య ను స్థానిక కురుమ సంఘం నాయకులూ,యువకులు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు . ఈయొక్క కార్యక్రమం లో మండల కురుమ సంఘం రాయికోడ్ గ్రామా కొర్రెకాపర్ల సంఘం అధ్యక్షుడు బాలమ్మోళ్ల మల్లేష్ , కురుమ సంఘం పెద్దలు గుండన్న ,మొగిలిగిద్దె మల్లేశం, మాణిక్ ,సంగాన్న,నర్సింలు, శ్రీశలం ,తదితరులు ఉన్నారు.

# కొనసాగుతున్న విద్యుత్ శాఖ ప్రజా బాట...

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల కేంద్రంలో గురువారం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో ప్రజాబాట కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యుత్ ఏఈ గణేష్ మాట్లాడుతూ గ్రామాలలో విద్యుత్ సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువస్తే సమస్యను పరిష్కరించేందుకే ప్రజా బాట కార్యక్రమం చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ సంజీవ్, మునిరాజు, లైన్మెన్ బైరం రమేష్,ఆర్టిజన్ మధు, రఘు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# పీఎం ఉజ్వల యోజనపథకం గ్యాస్ కనెక్షన్ ల కొరకు దరఖాస్తుల స్వీకరణ

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

బడుగు బలహీన వర్గాలకు ప్రతి ఒక్క పేదవారి ఇంట్లో గ్యాస్ కనెక్షన్ ఉండాలనే ఉధ్యేషంతో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా కొన్ని లక్షల మందికి ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడం జరిగింది,కాగా మరోమారు ఈ పథకం ద్వారా రేషన్ కార్డు కలిగి ఆ రేషన్ కార్డులోని సభ్యులకు ఎటువంటి గ్యాస్ కనెక్షన్ లేనివారికి ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు ఇవ్వడానికి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని గురువారం నాడు రాయికోడ్ మండల జైదుర్గాభవాని ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ యాజమాన్యం తెలిపారు,దరఖాస్తు చేసుకునేవారు రేషన్ కార్డు,రేషన్ కార్డులోని అందరి సభ్యుల ఆధార్ కార్డులు,దరఖాస్తుదారుని మహిళల బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ లు మరియు 4 పాస్ ఫోటోలు తీసుకుని గ్యాస్ ఆఫీస్ లో ఇవ్వాలని సూచించారు.

# మత్స్యకార గంగపుత్ర ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ నా,ఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి



**నారాయణఖేడ్ మేజర్ న్యూస్**

హైదరాబాద్ పట్టణంలోనీ జిహెచ్ఎంసి పరిధిలోని జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో బాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ మద్దతుగా షేక్ పేట్ డివిజన్ లో గురువారం మత్స్యకార గంగపుత్ర ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి ముదిరాజ్ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాజీ ఎమ్మెల్యే ఏనుగు రవీందర్ రెడ్డి ఫిషరీస్ ఛైర్మెన్ మెట్టు సాయికుమార్ అనంతరం ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డ తర్వాత మొట్ట మొదటి ఉప ఎన్నికలు మా నారాయణఖేడ్ నియోజకవర్గంలోనే మా నాన్న స్వర్గీయ పట్లోళ్ల కిష్టారెడ్డి మృతి చెందడంతో ఉప ఎన్నికలు రావడంతో అప్పట్లో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం అడ్డం పెట్టుకొని ఎన్నికలను 6 నెలల ముందుకు వేసి కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను బయటపెట్టి ఇష్టానుసారంగా వ్యవహరించి పోలింగ్ ఏజెంట్లను కూడా కూర్చొనివ్వకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టి నానా రకాలుగా ఇబ్బంది పెట్టిన మా నారాయణఖేడ్ ప్రజలు 40000 ఓట్లు వచ్చాయని ఎమ్మెల్యే సంజీవరెడ్డి గుర్తు చేశారు కానీ ఇప్పుడు జరుగుతున్న జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో మా ప్రభుత్వం గత బిఆర్ఎస్ ప్రభుత్వం లాగా వ్యవహరించకుండా కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధినీ మరియు ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను అదే కాకుండా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ చేసినా సేవలను చూసి ప్రజలే బ్రహ్మరథం పట్టి నవీన్ యాదవ్ నీ అత్యధిక మెజారిటీతో గెలిపిస్తాం అని ప్రజలు ముందుకొస్తున్నారని ఎమ్మెల్యే సంజీవరెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో వారి వెంట షేక్ పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు మరియు మత్స్యకార సంఘం పెద్దలు నాయకులు తదితర నాయకులు పాల్గొన్నారు



## మధ్యాహ్న భోజన కార్మికులను

# అప్పుల పాలు కాకుండా ఆదుకోవాలి



**కొండపాక మేజర్ న్యూస్...**

రాష్ట్రవ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికుల అప్పులు చేసి విద్యార్థులకు భోజనం అందిస్తున్నారని వారిని అప్పులు కాకుండా ప్రభుత్వ వ్యక్తిని ఆదుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి అమ్ముల బాల నరసయ్య అన్నారు గురువారం మధ్యాహ్న భోజన పథకం కార్మికులతో సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు ప్రభుత్వం ఇచ్చే గౌరవ వేతనం విద్యార్థులకు ఇచ్చే మెనూ చార్జీలు పెండింగ్లో ఉన్నాయని నెలల తరబడి బిల్లులు రాకపోవ డంతో అప్పులు చేసి ప్రభుత్వానికి ఎదురు పెట్టుబడి పెట్టి వంట చేసి పెడుతున్నారని వెంటనే గౌరవ వేతనం బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు అనంతరం మండల విద్యాధికారి ఆఫీసులో సురేందర్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు పాఠశాలల్లో బడి మధ్యాహ్న భోజన కార్మికులు అప్పుల పాలు అవుతున్నారని తెచ్చిన అప్పులవడ్డీలు కట్టలేక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు పాఠశాలలో పున:ప్రారంభం అయ్యి ఐదు నెలలు గడుస్తున్నా చేసిన వాటికే బిల్లులు రాలేదన్నారు బిల్లులు రాకపోయినా పిల్లలకు వంట వండి పెట్టాలని అధికారులు ఒత్తిడి చేస్తున్నారు బిల్లులు విడుదల చేయకుండా ఉండడం ఎలా అని ప్రశ్నించారు ఈ విషయంలో గౌరవ కలెక్టర్ యూనియన్ నాయకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినప్పుడు ఈ సమస్యలను వారి దృష్టికి తీసుకుపోయిన పరిష్కారం కాలేదన్నారు పర్యవేక్షణ పేరుతో కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పెరిగిన వేతనం అన్ని మండలాలలో ఇవ్వడం లేదన్నారు నెల నెల సక్రంగా ఇవ్వడం లేదని ఒకపక్క కూరగాయల ధరలు ఆకాశం అంటుతున్నాయని అడిగిన ధరలకు ఇచ్చే మెనూ చార్జీలు పెంచడం లేదని కార్మికుల జీవితాలు పెరగకపోగా ఉన్న జీతాలు కూడా నెలల తరబడి పెండింగ్లో ఉన్నాయని అన్నారు వారానికి మూడు గుడ్లు పెట్టాలని రాగిజావ పోయాలని వడ్డి చేస్తున్నారని గుడ్డుకు కేటాయించిన బడ్జెట్ రెండు గుడ్లుకు కూడా సరిపోవడం లేదని ఎలా పెట్టాలని గుడ్డుకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని లేదా అంగన్వాడి సెంటర్స్ కి సప్లై చేసినట్లుగా మధ్యాహ్నం భోజన పథకానికి కూడా గుడ్లు పప్పులు, ఉప్పులు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు రాగి జావా ఖర్చులకు డబ్బులు ఇవ్వాలని కార్మికులకు అదన పనికి అదనపు వేతనం ఇవ్వాలని కోరారు ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు 10,000 వేతనం వెంటనే అమలు చేయాలని ఇచ్చిన హామీలు అమలు జరపాలని కోరారు గ్యాస్ సిలిండర్ 500 కే ఇస్తామని చెప్పి నేటికీ ఇవ్వడం లేదని ప్రభుత్వమే కార్మికులకు గుర్తింపు కార్డు ఈఎస్ఐపీఎఫ్ ప్రమాద బీమా కాటన్ యూనిఫామ్ ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ నాయకులు కోడూరి యాదగిరి దయ్యాల రేణుక భాగ్యలక్ష్మి భూలక్ష్మి రేణుక గజ్వేల్ లక్ష్మి యశోద రేవతి రమ లక్ష్మి అనూష పద్మ ఎండి గోరేబి తదితరులు పాల్గొన్నారు

## కొనుగోలు కేంద్రాలలో ధాన్యాన్ని పరిశీలించిన అధికారులు.....

**మద్దూరు/మేజర్ న్యూస్....**



మద్దూరు మండలంలోని వల్లంపట్ల రేబర్తి గాగిలాపూర్ గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను మద్దూర్ తహసిల్దార్ ఏజీ రహీం, ఎంపీడీవో సోమిశెట్టి రామ్మోహన్, ఏవో రామకృష్ణ, ఎంపీ ఓ గద్ద వెంకటేశ్వర్లు వివిధ శాఖల అధికారులు సందర్శించారు. కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని అధికారులు పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని అధికారులకు చూపిస్తూ రైతులు కన్నీరు మున్నీరుగా విలపించారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు అధికారులను కోరారు. దీంతో తడిసిన ధాన్యం విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే విధంగా చూస్తామని అధికారులు రైతులకు హామీ ఇచ్చారు.

## ప్రమాదాల నివారణకు పోలీసుల చర్యలు....

**మద్దూరు/మేజర్ న్యూస్....**



మద్దూర్ దూల్మిట్ట మండలాలలో చెరువులు కుంటలు నిండుకుండలా నిండి చెక్ డ్యాములు మత్తడులు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ప్రమాదాలు జరగకుండా చేర్యాల సీఐ ఎల్ శ్రీను, మద్దూర్ ఎస్సై షేక్ మహబూబ్ లు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గాగిల్లాపూర్ పెద్ద చెరువు మత్తడి పోస్తుండడంతో కాజ్ వే నుంచి వాహనాలు వెళ్లకుండా గ్రామపంచాయతీ ట్రాక్టర్ ను అడ్డుపెట్టారు. అదేవిధంగా దూల్మిట్ట చెక్ డ్యామ్ కాజ్ వే వద్ద వాహనాలు వెళ్లకుండా ట్రాక్టర్ అడ్డుపెట్టారు. మద్దూర్ ముస్త్యాల గ్రామాల మధ్య రాగి కుంట వాగు వద్ద రోడ్డుకు అడ్డంగా పోలీసులు ట్రాక్టర్ పెట్టారు. మత్తడులు పోసే చెరువులు, చెక్ డ్యాముల వద్ద పోలీసులు ప్రత్యేకంగా పర్యవేక్షించారు. గాగిలాపూర్ పెద్ద చెరువును తహసిల్దార్ ఏజి రహీం, ఎంపీడీవో రామ్మోహన్ లు సందర్శించి చేపల వేటకు చెరువులోకి వెళ్లకూడదని మత్స్యకారులకు సూచించారు.

# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ కు గుణపాఠం ఖాయం



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

ఆరు గ్యారెంటీ ల పేరుతో మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం చెప్పాలని జూబ్లీహిల్స్ ప్రజలకు సంగారెడ్డి బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ కు మద్దతుగా షేక్ పేట్ డివిజన్ లోని గుల్షన్ కాలనీ లో బూత్ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడారు... ఆచరణ సాధ్యం కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, మాయమాటలతో కాలం వెళ్లదీస్తున్నారని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ విమర్శించారు. జూబ్లీహిల్స్ ప్రజానీకం తెలివైన వారిని ఆలోచించి ఓటు వేయాలని అన్నారు. గతంలో కేసీఆర్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగిందని, ప్రతి ఒక్కరు సంతోషంగా ఉన్నారని తెలిపారు. మళ్లీ కెసిఆర్ పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని గెలిపించడం ద్వారా కాంగ్రెస్ కు బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చింత ప్రభాకర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ హోం మంత్రి మహమ్మద్ అలీ, మొయ్యద్ ఖాన్ తదితరులు ఉన్నారు...

## భారీ వర్షాలకు పంటలు నాశనం

**కొండాపూర్ మేజర్ న్యూస్**



ఇటీవలి అకాల వర్షాలతో వరి, పత్తి పంటలు దెబ్బతిని రైతులు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ యువ నాయకుడు అనంత్ రెడ్డి గురువారం మండలంలోని పలు గ్రామాలలో వర్షాల ప్రభావం తీవ్రంగా ఉన్న పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "చేతికొచ్చిన పంటలు వర్షాల వల్ల పూర్తిగా నాశనం కావడం రైతులకు పెద్ద దెబ్బ. ఇప్పటికే పంటల ఖర్చులు తిరిగి రాకుండా ఇబ్బందులు పడుతున్న రైతులు ఇప్పుడు పూర్తిగా కుంగిపోయారు. ప్రభుత్వం మానవతా దృష్టితో స్పందించి ప్రతి ఎకరాకు కనీసం ?25 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలి," అని డిమాండ్ చేశారు. అనంత్ రెడ్డి మరోవైపు, వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో వెంటనే పర్యటించి పంటల నష్టం అంచనా వేయాలని సూచించారు. "రైతులు ఆత్మస్థైర్యం కోల్పోకుండా ప్రభుత్వం వెంటనే స్పందించి ఆర్థిక సాయం అందిస్తేనే క్షేత్ర స్థాయిలో రైతు కుటుంబాలకు ఊరట లభిస్తుంది," అని అన్నారు.

## మంజీర బ్యాక్ వాటర్ లో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**రాయికోడ్,**




మండలంలోని మోరడ్గ గ్రామ శివారులోని మంజీర నది బ్యాక్ వాటర్ లో గురువారం నాడు గుర్తు తెలియని మగ వ్యక్తి మృతదేహం లభ్యం అయ్యింది, నీటిలో బోర్లాపడి తెలియాడుతూ స్థానికులకు కనిపించడంతో స్థానిక పోలీసులకు సమాచారం అందించగా హుటాహుటిన పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీయగా వయస్సు అందజ 35 నుండి 40 సంవత్సరాలు ఉందని అతను లైట్ బ్రౌన్ (జాజు) కలర్ షర్ట్, నల్లని ప్యాంటు ధరించి ఉన్నాడని మృతుని గురించి వివరాలు తెలిసిన వారు రాయికోడ్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని, కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని,మృతదేహాన్ని జహీరాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించమని ఎస్సై చైతన్య కిరణ్ తెలిపారు.

# విజిలెన్స్ దాడుల పేరిట కళాశాల యాజమాన్యాలను భయపడితే చూస్తూ ఊరుకోం

## బి ఆర్ ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ రాజేందర్ నాయక్

సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్

సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్ సంగారెడ్డి లోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో బి ఆర్ ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్



రాజేందర్ నాయక్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ డబ్బులను విడుదల చేయకుండా బడుగు బలహీన వర్గాల విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తా ఉన్నాం. బకాయిలను విడుదల చేయకుండా యాజమాన్యాలను భయపెట్టాలని ధోరణితో కళాశాలల పైన విజిలెన్స్ దాడులు చేయించాలని అట్టి దాడులతో బకాయిలను ఎగ్గొట్టాలని చూసే ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అట్టి ఆలోచనను విరమించుకోవాలని హెచ్చరిస్తావున్నాం. పెండింగ్లో ఉన్న బకాయిలను బేసరుతగా విడుదల చేసి తదనంతరం విజిలెన్స్ దాడులు చేస్తే మాకు ఎటువంటి అభ్యంతరం లేదని అలా కాదని యాజమాన్యాలను భయపెట్టాలనే ధోరణితో బకాయిలను ఎగ్గొట్టాలని ఆలోచనలతో ఈ విజిలెన్స్ దాడులను చేయిస్తే కచ్చితంగా అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు.. విద్యాశాఖ పై ఇప్పటివరకు ఒక్కసారి కూడా సమీక్ష చేయని ఈ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి అయినటువంటి రేవంత్ రెడ్డి గారికి విద్యార్థుల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని, మంత్రుల మధ్య అయ్యే కొట్లాటలో మధ్యవర్తిగా ఉండి సయోధ్య కుదురుచే నువ్వు కళాశాల యాజమాన్యాలు ప్రభుత్వంతో జరిపే చర్యల్లో ఒక్కసారి కూడా విద్యాశాఖ మంత్రిగా యాజమాన్యాలను ముంగట కూచోపెట్టుకొని చర్చలు చేసిన సందర్భం లేదు, కానీ విజిలెన్స్ దాడులు కళాశాల పైన చేయాలనే ధోరణి మాత్రం అవలంబిస్తున్నారు . ఇది మీకు శాస్తి కాదు.వెంటనే విజిలెన్స్ దాడులను ఆపి పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేసి విద్యార్థుల జీవితాలను ఆదుకొని యాజమాన్యాలుకు సహకరించాలని, తర్వాత విజిలెన్స్ దాడులు చేయించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి సంగారెడ్డి పట్టణ నాయకులు అఖిల్, అశోక్, రాజు నాయక్, మోను సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# హలో మాల - చలో ఢిల్లీ

దుబ్బాక మేజర్ న్యూస్:



జాతీయ మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశానుసారం హలో మాల చలో ఢిల్లీ నవంబర్ 26న జరిగే కార్యక్రమ పోస్టర్ ను గురువారం రోజున దుబ్బాక లో ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కీ వెంకటయ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతం దుబ్బాక నియోజకవర్గం నుండి అత్యధికంగా మాలలు తరలిరావాలని పిలుపునివ్వడం జరిగిందన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు పొలిటి బ్యూరో చైర్మన్ ర్యాకం శ్రీరాములు దుబ్బాక అంబేద్కర్ సంఘ అధ్యక్షులు కాల్వ లింగం అస స్వామి అస రాజశేఖర్ తునికి సురేష్ ప్రభాకర్ అంబేద్కర్ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి...

దుబ్బాక మేజర్ న్యూస్:



సీజనల్ వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని దుబ్బాక వంద పడకల ఆసుపత్రి సూపరిండెంట్ హేమరాజ్ సింగ్ అన్నారు. దుబ్బాక పట్టణ కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రిలో ఆయన మీడియాతో మాట్లాడారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని వీటికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. సీజనల్ లలో వైరల్ జ్వరాలు దగ్గు మొదలైన వ్యాధులు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉందన్నారు. వర్షాల వల్ల పెద్దలు పిల్లలకు ఆస్తమా పేషెంట్లకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటారని అప్రమత్తంగా ఉండాలన్నారు. వర్షాలలో బయటకు వచ్చే సమయాల్లో రేట్ కోట్లు ధరిస్తూ తగు జాగ్రత్తలు వహించాలని ఈ సీజన్లో అవుట్ సైడ్ ఫుడ్స్ నాన్ వెజ్ ఐటమ్స్ కు సాధ్యమైనంత వరకు దూరంగా ఉండాలని ఆకుకూరలను మంచిగా కడిగి వండుకోవాలని సూచించారు. త్రాగే నీటిని గురువెచ్చగా చేసుకుని చల్లార్చుకుని తాగాలన్నారు. ఈ సీజనలు వ్యాధులకు సంబంధించి ఆసుపత్రిలో అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పలువురు పాల్గొన్నారు.

# రైతులకు కన్నీరు మిగిల్చిన తుఫాన్

మద్దూర్/మేజర్ న్యూస్....



ఆరుగాలం కష్టం చేసి పండించిన పంట చేతికందే సమయంలో తుఫాన్ విజృంభించి భారీగా వర్షాలు కురవడంతో చేతికొచ్చిన పంటలు దెబ్బతిని రైతులు కన్నీరు మున్నీరూ గా విలపిస్తున్నారు. మద్దూర్ దూల్మిట్ట మండలాలలో కురిసిన భారీ వర్షానికి పత్తి మొక్కజొన్న వరి పంటలన్నీ నీట మునిగాయి. రేబర్తి గాగిల్లాపూర్ వల్లంపట్ల కూటిగల్ గ్రామాలలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం తడిసి ముద్దయింది. నష్టపోయిన పంటలను చూసి రైతులు గుండెలు పగిలేలా రోదిస్తున్నారు. ఆరుగాలం కష్టం చేసి పంటలు పండిస్తే చేతికొచ్చే సమయంలో రైతులు తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నష్టపోయిన పంటలకు రాష్ట్ర ప్రభుత్వం నష్టపరిహారం అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.





# వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి..

సంగారెడ్డి మేజర్ న్యూస్



అకాల వర్షాలతో పంటా నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని జన జాగృతి సేన అధ్యక్షుడు బంగారు కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సంగారెడ్డి మండలం ఇర్గిపల్లి గ్రామంలో పత్తి పంటను పరిశీలించాడు. ఈ సందర్భంగా బంగారు కృష్ణ మాట్లాడుతూ ఈ ఏడాది పంటల సాగు ప్రారంభం అయినాప్పటి నుండి రైతులకు అకాల వర్షాలు తీరని నష్టం చేసింది అన్నారు. పంట సాగు కోసం రైతులు కౌలుకు తీసుకొని అప్పు చేసి పంట సాగు చేస్తే చేతికి వచ్చే సమయంలో మూంథా తుపాన్ పంటను మరింత నష్టం చేసింది అన్నారు. ప్రభుత్వం పంట భీమా పథకం అమలు చేయకపోవడం రైతుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యనీకి నిదర్శనం అన్నారు. ప్రభుత్వం వెంటనే ప్రభుత్వం నష్టపోయిన రైతులకు ఎకరానికి 40 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చింతల సాయి కుమార్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు..

# కన్నీటి మధ్య తండ్రి చివరి కర్తవ్యాన్ని పూర్తి చేసిన కుమార్తె...

## మనసును కదిలించిన దృశ్యం... తండ్రి అంతిమ కర్తవ్యానికి ముందుకొచ్చిన కూతురు...

అమీన్ పూర్ మేజర్ న్యూస్



సీనియర్ పాత్రికేయులు చెరుకూరి రంగయ్య నాయుడు అంతక్రియలు గురువారం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని ఐలాపూర్ గ్రామంలోని స్మశానవాటికలో నిర్వహించారు.. ఈ అంత్యక్రియలను రంగయ్య నాయుడు కూతురు హిమబిందు కొడుకు స్థానంలో పాడే మోసి తలకొరివి అంటించారు..కుటుంబ సభ్యుల సమక్షంలో ఘనంగా అంత్యక్రియలు జరిపారు. రంగయ్య నాయుడుకి కుమారులు లేకపోవడంతో ఆ బాధ్యతలను కుమార్తె నిర్వహించారు. తండ్రి చితికి నిప్పు పెట్టిన కూతురు దృశ్యం చూసి అందరూ కంటతడి పెట్టారు. గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు కూతురి ధైర్యాన్ని ప్రశంసించారు.

# రాబరీ కేసులో నలుగురి నిందితులను అరెస్టు చేసిన దుబ్బాక సీఐ



**దుబ్బాక మేజర్ న్యూస్:**
దుబ్బాక నియోజక వర్గ పరిధిలోని అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన కానుగంటి లక్ష్మినర్సయ్య ఇంట్లో చొరబడి పిస్తోలు తో బెదిరింపులకు పాల్పడిన అగంతకులను పట్టుకొని కేసు ఛేదించిన పోలీసులు. మిర్ దొడ్డి పోలీస్ స్టేషన్ పరిధి.ఫిర్యాదు వివరాలు కానుగంటి లక్ష్మీ నర్సయ్య తండ్రి లక్ష్మయ్య, వయస్సు 62 సంవత్సరాలు, గ్రామం రుద్రారం, మండలం భూంపల్లి అక్బర్ పేట. నేరస్థులు..1 మొగిలి బిక్షపతి తండ్రి బాలయ్య వయస్సు 46 సంవత్సరాలు. గ్రామం ధర్మారం మండలం మిర్ దొడ్డి.2గోవిందరం బ్రహ్మం తండ్రి గాలయ్య వయస్సు 55సంవత్సరాలు గ్రామం కాసులబాద్ మండలం మిర్ దొడ్డి 3రంగమైన నర్సింలు అలియాస్ కమలాకర్ తండ్రి బాలయ్య వయస్సు 48సంవత్సరాలు గ్రామం రుద్రారం మండలం అక్బర్ పేట.భూంపల్లి 4సుందరి నరేందర్ రెడ్డి తండ్రి బాల్ రెడ్డి వయస్సు 46 సంవత్సరాలు గ్రామం రుద్రారం మండలం అక్బర్ పేట భూంపల్లి.పై నిందితుల వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వస్తువులు తుపాకీ తూటాలుమోటార్ సైకిల్ హెల్మెట్ ఒక సైకిల్ నాలుగు సెల్ ఫోన్లు సిద్దిపేట ఏసీపి రవీందర్ రెడ్డి కేసు వివరాలను తెలియపరుస్తూ తేదీ 28-10-2025 నాడు రాత్రి 9 గంటలకు పోలీసు వారికి ఒక 100 కాల్ రాగానే ఎస్ఐ సీఐ పోలీస్ హుటాహుటిన రుద్రారం గ్రామంలో జరిగిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు, ఏం జరిగిందని ఆరా తీయగా లక్ష్మీ నరసయ్య అర్ ఎం పి డాక్టర్ని ఇద్దరు వ్యక్తులు బైక్ మీద వచ్చి ముసుగులు ధరించి తుపాకీతో బెదిరించినారని చుట్టుపక్క వారు రాగానే తుపాకి చూపిస్తూ పారిపోయినారని ఫిర్యాదు దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. దుబ్బాక సీఐ శ్రీనివాస్ మిరుదొడ్డి ఎస్ఐ సమత భూంపల్లి ఎస్ఐ హరీష్ పోలీస్ సిబ్బందితో కలిసి ప్రత్యేక టీములుగా ఏర్పడి పరిశోధన ప్రారంభించారు. పరిశోధనలో పై నలుగురు నిందితులు నేరానికి పాల్పడినట్లు నిర్ధారణ జరిగిందని పై నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులు బిక్షపతి బ్రహ్మం రంగనబోయిన నర్సింలు ఏ కమలాకర్ ఈ ముగ్గురు పాత నేరస్తులు జనశక్తి నక్సలైట్ నేపథ్యం ఉన్న వారు ఇందులో మొగిలి బిక్షపతి ఇతను జనశక్తిలో సుమారు పది సంవత్సరాలపాటు పనిచేసి వివిధ కేసులలో ముద్దాయిగా ఉండి ప్రస్తుతము హరీష్ రావు నగర్ సిద్దిపేటలో జీవిస్తున్నాడు. ఇతనితో పాటు జనశక్తిలో పనిచేసినటువంటి బ్రహ్మం కాసులాబాదు గ్రామం మిరుదొడ్డి మండలంలో వ్యవసాయం పనిచేసుకుంటూ జీవిస్తున్నాడు, వీరిద్దరు కూడా గత కొంతకాలంగా డబ్బులు సంపాదించాలా అనే ఉద్దేశంతోటి ఏదైనా తుపాకి సంపాదించి తుపాకితో బెదిరించి డబ్బులు వసూలు చేయాలి అని ఒక గ్యాంగ్ గా ఏర్పడాలని ఒక ప్లాన్ చేసుకొని ఉన్నారు. ఆ ప్లాన్ చేసుకున్న క్రమంలో వీరికి ఈ రంగన్నబోయిన నర్సింహులు రుద్రారం గ్రామానికి చెందిన వ్యక్తి వాళ్ళ గ్రామానికి సంబంధించిన లక్ష్మీ నరసయ్య ఆర్ఎంపీ డాక్టర్ చాలా ఎక్కువ ఫేమస్ అవుతున్నాడు, చాలామంది పేషెంట్లు అతని వద్దకే వెళ్తున్నారు. దీనివల్ల అదే ఊరికి చెందిన నరేందర్ రెడ్డి, అర్ ఎం పి కి పూర్తిగా ఆదాయం తగ్గిపోయిందని ఫిర్యాది లక్ష్మీనరసయ్య, ఆర్ఎంపీ డాక్టర్ని రుద్రారం నుండి వెళ్లగొట్టాలని ఆలోచనతో నరేందర్ రెడ్డి ఆర్ఎంపీ డాక్టర్ రుద్రారం గ్రామస్తుడు అయినటువంటి రంగణమైన నర్సింలు ఏ కమలాకర్ కు చెప్పగా అతను ఈ విషయాన్ని అప్పటికే అతనికి పాత పరిచయం ఉన్నటువంటి మొగిలి బిక్షపతి, జనశక్తి లో పనిచేసే అనుభవం ఉందని మొగిలి బిక్షపతిని సంప్రదించడం జరిగింది. కమలాకర్, మొగిలి బిక్షపతి ఆర్ఎంపీ డాక్టర్ నరేందర్ రెడ్డిని సిద్దిపేటలో కలవడం జరిగింది. వారి ప్లాన్ లో భాగంగా రూ. 10000 ఒప్పందం జరిగింది. ఒప్పందంలో భాగంగా 4000 రూపాయలని ముందస్తుగా ఫోన్ పే ద్వారా నరేందర్ రెడ్డి కమలాకర్ కి, కమలాకర్ నుండి బిక్షపతికి పేమెంట్ చేయడం జరిగిందన్నారు. ప్లాన్ లో భాగంగా గ్యాంగ్ ఏర్పరచుకోవాలి అనుకున్నటువంటి బిక్షపతి బ్రహ్మం కు పరిచయం ఉన్నటువంటి కాసులబాద్ గ్రామానికి చెందిన ప్రస్తుతం కామారెడ్డి జిల్లా రామారెడ్డి లో నివాసముంటున్న కుమార్ గతంలో వ్యవసాయ భూమి వద్ద పందులను కొట్టడానికి తెచ్చుకున్నటువంటి గన్ ని మా వ్యవసాయ పొలం వద్ద అవసరం ఉందని అబద్ధం చెప్పి తీసుకొని వచ్చి తేదీ: 28.10.2025 నాడు బ్రహ్మం బిక్షపతి ఇద్దరు టూ వీలర్ మీద మొఖానికి ముసుగు హెల్మెట్లు ధరించి ఫిర్యాది ఇంట్లోకి వెళ్ళి లక్ష్మీ నర్సయ్యను అతని భార్యను తుపాకీతో చంపుతామని బెదిరించడం జరిగిందన్నారు. ఆ క్రమంలో గ్రామస్తులు వాళ్ళని అరుపులు విని చుట్టుపక్కల వాళ్ళు రాగా వీళ్ళు తుపాకి చూపిస్తూ పారిపోవడం జరిగిందన్నారు. గురువారం రోజున పరిశోధనలో దుబ్బాక సి ఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్సై బొంపల్లి ఎస్సై మిడిదొడ్డి సిబ్బంది అందరూ ఈ కేసును చేదించడం జరిగిందన్నారు. దీంట్లో భాగంగా గురువారం నాడు పై నలుగురు నిందితులను దుబ్బాక సీఐ శ్రీనివాస్ అరెస్టు చేసి నేరానికి ఉపయోగించిన తుపాకీని దానికి శ్రీనివాస్ ఉపయోగించేటువంటి బుల్లెట్స్ వారు ఉపయోగించినటువంటి మోటార్ సైకిల్ హెల్మెట్ ని వాళ్ళు వాడినటువంటి సెల్ ఫోన్ లని స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.ఈ నేరస్తులు మొగిలి బిక్షపతి, గోవిందారం బ్రహ్మం గతంలో మిడిదొడ్డి మండలంలోని గ్రామాలలో భూమి పంచాయతీలలో ఇన్వాల్వ్ వై పొజిషన్ డిస్టర్బ్ చేయడానికి గాని వారి యొక్క పాతిన కనీలు విరగగొట్టడానికి గాని బెదిరింపులకు పాల్పడినందుకు ఆరు కేసులలో గతంలో అరెస్ట్ చేసి జ్యుడీషియల్ రిమాండ్ కు పంపించడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా ఏసీపీ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో పట్టణాలలో ఎవరైనా బెదిరింపులకు పాల్పడిన చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలకు పాల్పడిన వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. పోలీసులు ప్రజల ధనమాన ప్రాణ రక్షణకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక సీఐ శ్రీను, మిరుదొడ్డి ఎస్ఐ సమత, భూంపల్లి ఎస్ఐ హరీష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగూర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం

**పుల్కల్ మేజర్ న్యూస్**



సింగూర్ ప్రాజెక్ట్ ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల వల్ల ప్రాజెక్టులోకి 21935 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతున్నాయి దీనితో ప్రాజెక్ట్ జాగ్రత్త కోసం మూడు గేట్ల ద్వారా 26,313 క్యూసెక్కుల నీటిని బయటకు వదలడం జరుగుతుందని ఏఈ స్టాలిన్ తెలిపారు ప్రాజెక్టు సామర్థ్యం 29.917 టీఎంసీలు కాగా ప్రస్తుతం 17. 133 టీఎంసీలు ఉంది ప్రాజెక్టు దిగువ గ్రామాల ప్రజలు తగిన ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మంజీర నది పరివాహ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పశువులు గొర్ల కాపరులు అటు వైపు వెళ్ళకూడదని మత్స్యకారులు నదిలోనికి చేపల వేటకు వెళ్ళారాదని ఆయన తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారికి జరిమానా.....

**మద్దూర్/మేజర్ న్యూస్....**



మద్దూరు, చేర్యాల, కొమురవెల్లి, మండలాలలో గత వారం రోజులుగా చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్ వాహనాల తనిఖీ లో పట్టుబడిన వారికి జరిమానా విధించినట్లు చేర్యాల సిఐ ఎల్ శ్రీను గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వ్యక్తులను గురువారం చేర్యాల మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచినట్లు తెలిపారు. పట్టుబడిన వారికి ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున మొత్తం లక్ష రూపాయల జరిమానా విధించినట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని మైనర్లకు వాహనాలు ఇచ్చిన లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన కేసులు నమోదు చేసి చట్టపరేమైనా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

## వాగులో మునిగి పాడి గేదలు మృతి

**మద్దూర్/దూల్మిట్ట మేజర్ న్యూస్...**



దూల్మిట్ట మండల కేంద్రంలోని మోయ తుమ్మెద వాగులో నీట మునిగి రెండు పాడి గేదెలు మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సుందరగిరి కిష్టయ్య అను రైతు వాగు సమీపంలోని తన వ్యవసాయ బావి వద్ద రోజు మాదిరిగా పాడి గేదెలను కట్టేసి ఇంటికి వచ్చినట్లు తెలిపారు. బుధవారం కురిసిన భారీ వర్షానికి వాగు ఉధృతి పెరగడంతో బావి వద్ద కట్టేసిన పాడి గేదెలు నీట మునిగి మృతి చెందినట్లు తెలిపారు. నీటిలో మునిగి గేదెలు మృతి చెందడంతో తమ కుటుంబానికి సుమారు లక్ష ఇరవై వేల రూపాయలు నష్టం వాటిల్లినట్లు బాధితుడు కిష్టయ్య వాపోయాడు. నష్టపోయిన తమకు ప్రభుత్వం సహాయ సహకారాలు అందించి తమ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. అనంతరం స్థానికుల సమాచారంతో రెవెన్యూ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని గేదెలు మృతి చెందిన స్థలాన్ని పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు.

## పరిశుభ్రత తోనే ఆరోగ్యం

**న్యాల్కల్,సూర్య మేజర్ న్యూస్ :**

పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే వ్యాధులు దూరం అవడంతోపాటు ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీఓ షా గుప్తా ఇఫత్ అన్నారు.ఈ సందర్భంగా మండల కేంద్రమైన న్యాల్కల్ ఎస్సీ కాలనీ లో వాటర్ ట్యాంకర్ శుభ్రం చేయించి బ్లీచింగ్ పౌడర్ వేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మంచి నీటిని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తాగాలన్నారు. అలాగే ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున నీటి తొట్టిలను శుభ్రం చేయాలన్నారు. ముఖ్యంగా గ్రామంలో మురికి కాలువలను ఎప్పటికప్పుడు తీయించాలని పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి ని ఆదేశించారు. ఈ విషయంలో కార్యదర్శులు నిర్లక్ష్యం చేయరాదని, చేస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి, పంచాయతీ కార్మికులు మల్లి కిష్టన్న తదితరులు ఉన్నారు.



# విష్ణువర్ధన్ రెడ్డి సేవలు ఎనలేనివి



**న్యాల్కల్,సూర్య మేజర్ న్యూస్ :** సంగారెడ్డి జిల్లా న్యాల్కల్ మండలం హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ రెడ్డి చేసిన సేవలు ఎనలేనివని ప్రభుత్వ జూనియర్ లెక్చరల్ల అసోసియేషన్ రాష్ట్ర చైర్మన్ మధుసూదన్ రెడ్డి అన్నారు. మండలంలోని హద్నూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విష్ణువర్ధన్ రెడ్డి ప్రిన్సిపాల్ గా కొన్నేళ్లుగా పనిచేసి గురువారం నాడు పదవి విరమణ సందర్భంగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ గత కొన్నిళ్ళుగా కళాశాల ప్రిన్సిపాల్ గా సేవలందించారని కొనియాడారు. కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు అందరూ తన పిల్లల భావించి విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత శిఖరాలకు ఎదిగేలా కృషి చేశారన్నారు. అంతకుముందు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, అధ్యాపక బృందం విష్ణువర్ధన్ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించి మంచి మనసున్న మంచి సారు పదవి విరమణ పొందడం చాలా బాదగా ఉందన్నారు. అందుకు తమకు సదువులు చెప్పిన సారునిండు నూరేళ్లుచల్లంగా ఉండాలని భగవంతున్ని వేడుకుంటున్నట్లు విద్యార్థులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీజే సిపిఏ రాష్ట్ర అధ్యక్షులు కలింగ కృష్ణ కుమార్, సంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల ఇంటర్ విద్యాధికార్లు గోవింద్ రామ్, కిషన్ చౌహన్, ఏఏపిసి చైర్మన్ రేణుక, న్యాల్కల్ ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ విశ్వేశ్వర్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



# డీజిల్ దొంగతనం చేస్తున్న ముగ్గురు యువకుల అరెస్ట్..

## అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి..

**పెద్ద శంకరంపేట్.. మేజర్ న్యూస్**



డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు యువకులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు అల్లాదుర్గం సిఐ రేణుక రెడ్డి తెలిపారు.. గురువారం పెద్ద శంకరంపేట మండల పరిధిలోని చీలాపల్లి బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా బొలెరో వాహనంలో డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు వివరించారు.. వనపర్తి జిల్లాకు చెందిన రాహుల్.. కామారెడ్డి జిల్లాకు చెందిన కురుమ గణేష్.. లింగంపేటకు చెందిన తోకల నాగరాజు ముగ్గురు యువకులు ను విచారించగా పొంతనని సమాధానం చెప్పడంతో వారిని పేట పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చి విచారించారు.. హైదరాబాదులోని కూకట్పల్లిలో నివాసం ఉంటూ జీవనం కొనసాగిస్తున్నారని డబ్బులు సరిపోకపోవడంతో ముగ్గురు కలిసి బోరబండ కు చెందిన అన్వర్ అనే వ్యక్తితో కలిసి డీజిల్ దొంగతనం చేయడం ప్రారంభించారన్నారు.. రోడ్డు పక్కన పార్కింగ్ చేసిన లారీలలో డీజిల్ దొంగలించి అన్వర్ అనే వ్యక్తికి బోరబండలో అమ్మి ఆ డబ్బులతో వీరు జల్సాలు చేస్తున్నారని వివరించారు.. జోగిపేటలో డీజిల్ లారీల నుండి.. ఔటర్ రింగ్ రోడ్డు ఏరియాలో పలు లారీల నుండి డీజిల్ దొంగరించి అన్వర్ కు అమ్మడం జరిగిందని పేర్కొన్నారు.. పెద్ద శంకరంపేట చర్చ్ కాంపౌండ్ లోని నారా గౌడ్ టిప్పర్ల నుండి ఆరు డబ్బాలలో 150 లీటర్ల డీజిల్ దొంగరించినట్లు వివరించారు.. ఈ కేసుకు సంబంధించి ముగ్గురు డీజిల్ దొంగలను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు.. మరో వ్యక్తి నాల్గు నిందితుడు అన్వర్ పరారీ లో ఉన్నట్లు ఆమె వివరించారు.. ఈ కార్యక్రమంలో పేట ఎస్సై ప్రవీణ్ రెడ్డి.. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

# తల్లి సంవత్సరికం కోసం వెళ్లి వ్యక్తి మృతి

**కొండపాక మేజర్ న్యూస్...**



. తల్లి సంవత్సరికం కోసము చెరువు వద్దకు వెళ్లి వ్యక్తి మృతి చెందిన సంఘటన గురువారం మండల పరిధిలోని మర్పడగ గ్రామంలో చోటుచేసుకుంది త్రీ టౌన్ సిఐ విద్యాసాగర్ తెలిపిన వివరాల ప్రకారము గ్రామానికి చెందిన అందిపూర్ రమేష్ 30 సంవత్సరాలు అనే వ్యక్తి తన తల్లి గత సంవత్సరం మృతిచెందడంతో తల్లి సంవత్సరికం కోసము రమేష్ అన్న మహేష్ వదినే కర్న తో కలిసి గ్రామంలోని ఊర చెరువు వద్ద తమ బట్టలను ఉతకడానికి చెరువులోకి దిగడంతో మృతునిఅన్న వదిన ఎంత చెప్పినా వినకుండా పోచమ్మ గుడి మెట్ల వద్ద నుండిఅందులోకి దిగి చెరువులో పడిపోయినట్లు మృతిని అన్న మహేష్ తెలిపినట్లు సిఐ తెలిపారు చెరువులో మునిగి మృతి చెందినట్లు గ్రామస్తులకు తెలిపినట్లు సిద్దిపేటలో గల రెస్క్యూ టీమ్ కు సమాచారం ఇవ్వగా వారు వచ్చేవరకు పూర చెరువులో వెతకగా రమేష్ దొరికినట్లు తెలిపారు అప్పటికే ఆయన మృతి చెందగా శవ పరీక్ష నిమిత్తం సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పంచరామ నిర్వహించినట్లు తెలిపారు మృతునిఅన్న మహేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ విద్యాసాగర్ తెలిపారు

# సదర్ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**



చేర్యాల ఆంజనేయులు కుర్మ యాదవ్, మాజీ ఎంపీపీ, తొగర్ పల్లి ప్రభు కుర్మ యాదవ్, ఆత్మ కమిటీ ఛైర్మన్ సదర ఉత్సవ పోస్టర్ను ఆవిష్కరించారు.సంగారెడ్డి పట్టణంలో నవంబర్ 5న సదర్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు

# నేడు న్యాల్కల్ లో రన్ ఫర్ యూనిటీ

**న్యాల్కల్ సూర్య మేజర్ న్యూస్ :**

సర్ధార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి సందర్బంగా రాష్టీయ ఎక్త దివస్ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన న్యాల్కల్ లో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమాన్ని శుక్రవారం నాడు ఉదయం 9గంటలకు నిర్వహిస్తున్నట్లు హద్నూర్ ఎస్ఐ సుజిత్ తెలిపారు. ఈ కార్యక్రమం న్యాల్కల్ ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఎమ్మార్వో కార్యాలయం వరకు ఉంటుందని, అందుకు సామజిక ఐక్యమత్యానికి ప్రతీకగా న్యాల్కల్ మండల యువకులు, విద్యార్థులు, ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని సక్సెస్ చేయాలని ఎస్ ఐ సుజిత్ కోరారు.



# ఇందిరమ్మ గృహాల నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీవో..

**పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్**

పెద్ద శంకరంపేట మండల పరిధిలోని సంగారెడ్డి పేట గ్రామములో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ గృహాల నిర్మాణాలను పేట ఎంపీడీవో షాకీర్ అలీ గురువారం పరిశీలించారు.. ఈ సందర్భంగా గ్రామంలోని సిసి రోడ్డు పనులను. ప్రాథమిక పాఠశాల పనితీరును ఆయన పరిశీలించారు.. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు తదితరు ఉన్నారు..

# వరద నీటి ప్రవాహానికి తెగిపోయిన బీటీ రోడ్లు



**మద్దూర్/మేజర్ న్యూస్....**

ఉమ్మడి మద్దూరు మండలంలోని వివిధ గ్రామాలలో మట్టిరోడ్లతోపాటు బీటీ రోడ్లు నిన్న కురిసిన భారీ వర్షానికి తెగిపోయి ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మద్దూరు మండలంలోని వల్లంపట్ల -ఉప్పరోనిగడ్డ గ్రామాల మధ్య బిటి రోడ్డు తెగిపోయి ఇరు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. రైతులు వ్యవసాయ బావుల వద్దకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అదేవిధంగా వల్లంపట్ల-కూటిగల్ గ్రామాల మధ్య కల్వర్టుపై రోడ్డు దెబ్బ తినడంతో ప్రమాదకరంగా రెండు గుంతలు ఏర్పడి కల్వర్టు కూలి ప్రమాదకరంగా మారింది. లక్క పల్లి -రేబర్తి, నర్సాయపల్లి -ముస్త్యాల గ్రామాల మధ్య గల మట్టి రోడ్లు పూర్తిస్థాయిలో దెబ్బతిన్నాయి. బైరాన్ పల్లి గ్రామం నుండి దూల్మిట్ట మండల కేంద్రానికి వెళ్లే రోడ్డు మార్గంలో దూల్మిట్ట మోయ తుమ్మెద వాగు ఉధృతంగా ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వరద ప్రభావిత ప్రాంతాలలో అధికారులు ప్రమాద చర్యలు చేపట్టారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించి. బి అర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్...



**దుబ్బాక మేజర్ న్యూస్:**

దుబ్బాక మండల పరిధిలోని ఆరేపల్లి గ్రామంలో బైరగోని ఎల్లాగౌడ్ కుమార్తె జశ్విత - శేఖర్ గౌడ్ ల వివాహ మహోత్సవంనకు బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆరేపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ లక్ష్మి కృష్ణంరాజు గ్రామ అధ్యక్షులు కాశయ్య, దుబ్బ రాజా గౌడ్ ,శ్రీను మహేందర్ గౌడ్ పరశురామ్,కామోజీ అనురాధ పాల్గొన్నారు.

# నష్టపోయిన వరి రైతులకు ప్రభుత్వం ఆదుకోవాలి

## జహీరాబాద్ పార్లమెంట్ కంటెస్టెడ్ ఎంపీ క్యాండిడేట్ జైపాల్ నాయక్



**ఉమ్మడి పుల్కల్ మేజర్ న్యూస్**

మొంథా తుఫాన్ ప్రభావం వల్ల రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలతో అన్నదాత పరిస్థితి ఆగమగోచ రంగ మారిందనీ అప్పులు చేసి ఆరు కాలం శ్రమించి పండించిన వరి పంట అమ్ముకునేందుకు రైతులకు తిప్పలు తప్పడం లేదు అని రైతులు కళ్లల్లో రోడ్ల పక్కన ఆరబోసిన వరి ధాన్యం తడిసి ముద్దయిందనీ మాజీ సిడిసి డైరెక్టర్ జైపాల్ నాయక్ అన్నారు. గురువారం నాడు చౌటకూర్ , బొమ్మ రెడ్డి గూడెంలో రోడ్లపై ఆరబెట్టిన తడిసిపోయిన వరి ధాన్యాన్ని పరిశీలించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తడిసిన వరి ధాన్యం మొలకెత్తింది ప్రభుత్వం తక్షణమే తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేసి నష్టపోయిన రైతులకు తగిన నష్ట పరిహారం అందించాలని.జహీరాబాద్ పార్లమెంట్ కంటెస్టెడ్ ఎంపీ క్యాండిడేట్ %ు% గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షులు జైపాల్ నాయక్ ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సుదర్శన్ సంతోష్ దేవన్న సుభాష్ నాయక్ రాజు అకేష్,సుభాష్ లు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలను సందర్శించిన ఎంపీడీవో

**రామాయంపేట మేజర్ న్యూస్**



నిజాంపేట మండల పరిధిలోని నాలాపూర్ గ్రామంలో గురువారం ఎంపీడీవో రాజిరెడ్డి సొసైటీ కొనుగోలు కేంద్రాలను సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్లను సందర్శించి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో కార్యదర్శి స్రవంతి, రైతులు తదితరులు పాల్గొన్నారు

# వృద్ధురాలు మృతి

**చేగుంట:: మేజర్ న్యూస్ :**

చేగుంటకు చెందిన 105 సంవత్సరాల వృద్ధురాలు మురడి నర్సమ్మ గురువారం ఉదయం మృతి చెందారు. 1920 సంవత్సరంలో జన్మించిన ఆమె మొట్టమొదటి భారత దేశ ఎన్నికల నుండి గత ఎన్నికల వరకు ఓటు వేసింది. 90 సంవత్సరాల వరకు ఆమె వ్యవసాయ పనులు చేసింది. గత కొన్ని నెలల వరకు తన పని తాను చేసుకునేది. చేగుంట గ్రామానికి గ్రామపంచాయతీ ఏర్పడిన తర్వాత రెండవ సర్పంచిగా ఏకగ్రీవంగా ఎన్నికై మరణించే వరకు ఉన్నారు. అంతకుముందు ఉపసర్పంచిగా 26 సంవత్సరాలు ఏకగ్రీవంగా ఎన్నికై గ్రామ సేవ చేశారు. వీరి కుమారుడు మురారి ముత్యాలు చేగుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా పనిచేశారు. నరసమ్మకు ఒక కుమారుడు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. వారిలో కుమారుడు, పెద్ద కుమార్తె మృతి చెందగా ప్రస్తుతం ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.



# టీకాలతోనే గాలి కుంటు నివారణ చర్యలు

**తూప్రాన్ మేజర్ న్యూస్**



ముందస్తు జాగ్రత్త పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం మూలంగా, పశువుల్లో వ్యాధి నిరోధక శక్తి పెరిగి పశువు ఆరోగ్యంగా బలంగా తయారవుతుందని జిల్లా పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ వెంకటయ్య అన్నారు, గురువారం మాసాయిపేట్ లో పశువైద్య శిబిరాన్ని గాలి కుంటు టీకాలు కార్యక్రమాన్ని పరిశీలించి పశువులకు టీకాలు వేశారు ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ రైతులు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని పశువులకు టీకాలు ఇప్పించాలని అన్నారు, పశువుల్లో గర్భ శోభ వ్యాధి నివారణ సకాలంలో రైతులు ఎప్పటికప్పుడు పశువులను గుర్తించి పశువైద్య శాఖకు తీసుకురావాలని ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో పశు వైద్య మండల అధికారి కావ్య పశు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,